నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శనివారం
8 ఫిబ్రవరి
2025
పేజీలు 8

# గుంటూరు పల్నాడు





# సుందరవనంగా నగరవనం పార్క్

వినుకొండ లోని వెంకుపాలెం వద్దగల నగర వనం పార్క్ సుందరవనంగా రూపుదిద్దు కుంటోంది. ఈ పార్కు ప్రతి ఒక్కరికి ప్రకృతి అందాలను, ఆహ్లాదకర వాతావరణాన్ని అందించి ప్రకృతి ప్రేమికుల మనసును దోచేందుకు సిద్ధమవుతోంది. ఈ పార్కుకు చక్కటి అందచందాలతో సో బుగులు దిద్దుతున్నారు. చిన్నపిల్లలతో పాటు, పెద్దలకు కూడా ఈ పార్కు ఆహ్లాదాన్ని అందించేలా ఉంటుంది. ఇందుకోసం ప్రత్యేక వ్యాయామశాలలు, పార్కింగ్ లు ఏర్పాటు చేస్తున్నారు. స్వచ్ఛ పార్క్ తయారీకి ఫారెస్ట్ అధికారులు కృషి చేస్తున్నారు...

- వినుకొండ మేజర్ న్యూస్

- ప్రకృతి ప్రేమికుల మనసుదోచే అంద చందాల పార్క్
- ఆహ్లాదకరమైన వాతావరణం సృష్టి
- అందరిని ఆకట్టుకుంటున్న నగరవనం పార్క్



వినుకొండ నియోజకవర్గంలోని వెంకుపాలెం వద్ద నూతనంగా నిర్మితమైన నగరవనం పార్క్ ప్రకృతి అందాలను ఆస్వాదించేందుకు సిద్ధమవుతోంది. చక్కటి కనువిందు కలిగించి ప్రకృతి ప్రేమికులకు దగ్గర కాబోతోంది. సంబంధిత అధికారులు ఇందుకోసం ఈ పార్కులో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నగరవనం పార్క్ అంద చందాలు. అద్భు తంగా ప్రకృతి ప్రేమికులకు వీనుల విందు కలిగిస్తాయని అధికారులు చెబుతున్నారు. పార్కులో అన్ని మిగతా 3వ పేజీలో



# మహా శివరాత్రికి ప్రసాదం కౌంటర్ల సంఖ్య పెంచండి

- కోటప్పకొండ ఈవోను ఆదేశించిన జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు
- కోటప్పకొండ తిరునాళ్ళ ఏర్పాట్లపై సమీక్ష



**నరసరావుపేట, మేజర్ న్యూస్**

మహా శివరాత్రి సందర్భంగా భారీ సంఖ్యలో వచ్చే భక్తుల కోసం కోటప్ప కొండపై ప్రసాదం కౌంటర్ల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు కోటప్పకొండ ఈవోను ఆదేశించారు. ప్రసాద వితరణ కేంద్రాల సంఖ్య పెంచితే దైవ దర్శనం పూర్తి చేసుకున్న భక్తులు కొండపైనే ఎక్కువ సేపు ఉండాల్సిన అవసరం తగ్గించి జన సందోహాన్ని అదుపులో ఉంచవచ్చన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని బీర్ అంబేద్కర్ సమావేశ మందిరంలో కోటప్పకొండ తిరునాళ్ల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల నియమావళికి లోబడి అధికారులు తిరునాళ్లలో ఏర్పాట్లు చేయాలన్నారు. స్వామివారి మిగతా 3వ పేజీలో

# భారీ ర్యాలీతో ఆలపాటి నామినేషన్ దాఖలు

- భారీ మెజార్టీతో ఆలపాటిని గెలిపిస్తాం
- ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల నుండి భారీగా తరలివచ్చిన కూటమి కార్యకర్తలు
- పెద్ద ఎత్తున నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా, జనసేన, బిజెపి నేతలు







**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

కృష్ణ- గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి తెదేపా, జనసేన, బిజెపి బలపరిచిన కూటమి అభ్యర్థిగా సీనియర్ తెదేపా నేత, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి, గుంటూరు జిల్లా కలెక్టర్. నాగలక్ష్మి కి ఆయన నామినేషన్ పత్రాలను అందజేశారు. గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన్ మందిరం నుండి కూటమి కార్యకర్తల భారీ ర్యాలీ కొనసాగింది. ర్యాలీ కలెక్టర్ వరకు కొనసాగింది. అనంతరం ఆలపాటి రాజేంద్రప్రసాద్ కూటమి నాయకులతో, కలిసి వెళ్లి నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మిగతా 3వ పేజీలో

## ఆలపాటి నామినేషన్‌లో పాల్గొన్న మన్నవ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ నామినేషన్ సందర్భంగా గుంటూరు నగరంలోని స్థానిక శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నుండి గుంటూరు జిల్లా కలెక్టరేట్ వరకు ఏర్పాటు చేసిన భారీ ర్యాలీలో కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్‌ల ఛైర్మన్లు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే యరపతినేని మొర్జంపాడుకు రాక

**మాచవరం, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు శనివారం ఉదయం 08:00 గంటలకు మాచవరం మండలం మొర్జంపాడు గ్రామంలోని బుగ్గ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం నందు పూజా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉదయం 09:00 గంటలకు మాచవరం మండలం మొర్జంపాడు గ్రామం నందు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి 69వ కళ్యాణోత్సవం సందర్భంగా నిర్వహించే పూజా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉదయం 10:30 గంటలకు మాచవరం మండలం మొర్జంపాడు గ్రామం నందు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి 69వ కళ్యాణోత్సవం మరియు తిరునాళ్ల సందర్భంగా రాష్ట్రస్థాయిలో నిర్వహించే ఎద్దుల (ఎడ్ల బండలాగుడు) పందాలను ప్రారంభిస్తారు. అని టిడిపి మండల కన్వీనర్ బడిగుంచల వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ కార్యాలయం ద్వారా తెలిపారు.

## 10 నుండి ఐప అండ్ ఏడీ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్

**మంగళగిరి ఏసీఏ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో నిర్వహణ**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళగిరిలోని ఏసీఏ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఈనెల 10 నుండి 13వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు ఐప అండ్ ఏడీ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ – 2025 పోటీలు జరగనున్నాయి. విజయవాడలోని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఆడిట్) కార్యాలయం నేతృత్వంలో తొలిసారి సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ అంగరంగ వైభవంగా నిర్వహించబడుతోంది. ఈ ప్రతిష్టాత్మక క్రికెట్ టోర్నమెంట్ లో దక్షిణాది నుండి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తోన్న జట్లు పాల్గొని తలపడనున్నాయి. తొలిసారిగా ఈ క్రీడలను ఆంధ్రప్రదేశ్ లో నిర్వహిస్తోండటం గర్వించదగ్గ విషయం. ఆల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్ కు అర్హత పొందేందుకు ఈ టోర్నమెంట్ ఉపయోగపడనుందని ఆడిట్ కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. టోర్నమెంట్ లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన క్రీడాకారులు జాతీయస్థాయిలో వారి రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని పొందుతారు. టోర్నమెంట్ ప్రారంభోత్సవం 10 ఫిబ్రవరి, 2025న ఉదయం 8 గం.లకు జరుగుతుంది. 13 ఫిబ్రవరి, 2025న మధ్యాహ్నం 1.30 గం.లకు ముగింపు వేడుకతో టోర్నమెంట్ ముగుస్తుంది..క్రీడాభిమానం ఉన్న ప్రతిఒక్కరూ సంబంధిత మ్యాచ్ లు వీక్షించే అవకాశం కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్‌లో మద్యం ధరలు పెరుగనున్నాయి

**మద్యం దుకాణం దారులకు కమిషన్ పెంపుకు ప్రభుత్వం అమోదం?**

గుంటూరు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్‌లో మద్యం ధరలు పెరుగనున్నాయి. మద్యం దుకాణదారులకు చెల్లిస్తున్నమార్జిన్ చాలడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో కమిషన్ పెంపుకు ప్రభుత్వం అమోదం తెలిపింది. ఇప్పటికే ప్రైవేట్ మద్యం దుకాణాల ఏర్పాటుతో ప్రభుత్వానికి వచ్చే ఆదాయం గణనీయంగా తగ్గిపోయింది. 2023-24లో దాదాపు రూ.36వేల కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఆదాయంగా లభించింది. ఇందులో డిస్టిలరీలకు చెల్లించిన డబ్బుతో పాటు ఉద్యోగుల జీతాలకు పోగా రూ.28-30వేల కోట్ల రూపాయల ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది. ఏపీలో గత ఏడాది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేట్ మద్యం దుకాణాలను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనపై ఆర్థిక శాఖ అభ్యంతరాలు తెలిపింది. ఏపీలో ప్రభుత్వానికి భారీగా ఆదాయాన్ని ఇచ్చే మద్యం విక్రయాలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తే ప్రభుత్వ ఆదాయం తగ్గుతుందని సూచించినా ప్రభుత్వం కొత్త పాలసీలో ప్రైవేట్ మద్యం దుకాణాల ఏర్పాటుకు మొగ్గు చూపింది. గత ఏడాది అక్టోబర్ 16 నుంచి ఏపీలో 3వేలకు పైగా ప్రైవేట్ మద్యం దుకాణాలు ఏర్పాటయ్యాయి. మద్యం దుకాణాల్లో విక్రయాలకు 20శాతం కమిషన్ లభిస్తుందని ప్రచారం చేయడంతో పోటీ పడి దరఖాస్తులు చేశారు. ఏపీలో మద్యం వ్యాపారాలన్నీ అయా నియోజక వర్గాల్లో స్థానిక ప్రజా ప్రతినిధుల కనుసన్నల్లోనే జరుగుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా వేళ్ల మీద లెక్కించదగ్గ సంఖ్యలోనే ఎమ్మెల్యేలు మద్యం వ్యాపారాలకు దూరంగా ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈక్రమంలో లిక్కర్ వ్యాపారంలో పెట్టుబడులకు తగిన విధంగా లాభాలు రావడం లేదని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత డిసెంబర్‌లో కమిషన్ పెంచకపోతే అమ్మకాలు నిలిపివేస్తామని అల్టిమేటం కూడా ఇచ్చారు.

# మీ మనసు చెప్పింది వినండి

- **హీరో, డైరెక్టర్, స్క్రీన్ రైటర్ విశ్వక్ సేన్**
- **విజ్ఞాన్స్ మహోత్సవ్‌లో " లైలా " సినిమా యూనిట్ సందడి**





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

విద్యార్థులందరూ మీ మనసు చెప్పింది మాత్రమే వినండని హీరో, డైరెక్టర్, స్క్రీన్ రైటర్ విశ్వక్ సేన్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జరుగుతున్న జాతీయస్థాయి విజ్ఞాన్స్ మహోత్సవ్%-%2కె25లో భాగంగా రెండో రోజు " లైలా " సినిమా యూనిట్ సందడి చేసింది. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా హీరో, డైరెక్టర్, స్క్రీన్ రైటర్ విశ్వక్ సేన్ విజ్ఞాన్స్ మహోత్సవ్‌కు విచ్చేసి స్టెప్పులతో అలరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సినిమా హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ ఈ నెల 14న సినిమా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుందన్నారు. విద్యార్థులందరూ లైలా సినిమాను ఆదరించి అఖండ విజయాన్ని అందించాలని కోరారు. ఈ చిత్రాన్ని శ్రీమతి అర్చన సమర్పణలో షైన్ స్క్రీన్స్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో సాహు గారపాటి నిర్మించారని వెల్లడించారు. ఈ చిత్రాన్ని కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించామన్నారు. ఈ సినిమాలో యాక్షన్ ఎపిసోడ్స్, ఎమోషన్స్, డ్రామా ప్రేక్షకులందరికీ నచ్చుతాయన్నారు. ఈ సినిమా తన మనసుకు బాగా దగ్గరైన సినిమానని తెలియజేసారు. ఈ సినిమాలో తన పాత్ర ఇప్పటివరకు చేసిన పాత్రల కంటే వైవిధ్యభరితమైనదని తెలియజేసారు. మొట్టమొదటి సారిగా లైలా అనే అమ్మాయి పాత్రధారణలో నటించానని పేర్కొన్నారు. ఈ సినిమాకి రామ్ నారాయణ్ దర్శకత్వం వహించగా, మ్యూజిక్ డైరెక్టర్‌గా లియోన్ జేమ్స్, సినిమాటోగ్రఫీ రిచర్డ్ ప్రసాద్, ఎడిటర్‌గా సాగర్, రైటర్‌గా వాసుదేవ మూర్తి పనిచేశారని వెల్లడించారు. అనంతరం లైలా సినిమా యూనిట్ విద్యార్థులతో సెల్ఫీలు దిగారు.

# ఈ నెల 24 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తేదీ వచ్చేసింది. ఈ నెల 24 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నాయి. 24న ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు. దాదాపు మూడు వారాల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. సెలవులతో కలుపుకుని 20 రోజుల పాటు సభ నిర్వహించే యోచనలో ఉన్నట్లు సమాచారం. మొదటి రోజు బీఏసీ తర్వాత సభ ఎన్ని రోజులు నిర్వహించాలనే అంశంపై నిర్ణయం తీసుకోనున్నారు. ఈనెల 28న శుక్రవారం 2025 – 26 ఆర్థిక సంవత్సరానికి గాను సభలో ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. అసెంబ్లీ సమావేశాలకు మంత్రులు తమ శాఖల్లో అడిగిన ప్రశ్నలకు పూర్తిస్థాయి సబ్జెక్టుతో హాజరు కావాలంటూ ఆదేశాలు జారీ అయ్యాయి.





**ఎమ్మెల్యేలకు అవగాహన తరగతులు..**

అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఈ నెల 22, 23 తేదీల్లో ఎమ్మెల్యేలకు ఓరియంటేషన్ (అవగాహన) తరగతులు జరుగనున్నాయి. రెండు రోజుల పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు వర్క్ షాప్ జరుగనుంది. కొత్తగా వచ్చిన వారికి సభా నియమాలు, సభలో సభ్యుల పనితీరు, వ్యవహార శైలి, సభా మర్యాదలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. మొదటి రోజు ఎమ్మెల్యేల అవగాహనా తరగతుల కార్యక్రమానికి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా హాజరయ్యే అవకాశం ఉంది. అయితే అమరావతికి ఓం బిర్లా వస్తారా.. లేదా వర్చువల్‌గా పాల్గొంటారా అనే అంశంపై త్వరలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈ ఓరియంటేషన్ కార్యక్రమానికి భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు హాజరయ్యే అవకాశం ఉంది.

## రాబోయే రోజుల్లో ప్రతి పౌరుడికీ డిజి లాకర్?

**గుంటూరు, మేజర్ న్యూస్ :** రాబోయే రోజుల్లో ఏపీలో ప్రతి పౌరుడికీ డిజి లాకర్? సదుపాయాన్ని కల్పిస్తామని ఐటీ, ఆర్టీజీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్?వెల్లడించారు. పౌరులు తమకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలేవీ భౌతికంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉండబోదని, తమ మొబైల్ ఫోన్లోనే అన్ని పత్రాలు డిజిటల్ రూపేణా పొందవచ్చన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలు, విభాగాధిపతులతో రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) శుక్రవారం సచివాలయంలో ఒక సమీక్షా సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో భాస్కర్? మాట్లాడుతూ ప్రభుత్వంలో ఇప్పటి వరకు ఒక సింగిల్ సోర్స్ ఆఫ్ డేటా అనేది లేదన్నారు. ఆయా శాఖల్లో చాలా డేటా ఉన్నప్పటికీ అది అనుసంధానం కాలేదన్నారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగేపని లేకుండా పౌరులకు వారికి కావాల్సిన అన్ని సేవలు వారి చేతిలోని మొబైల్ ఫోన్ ద్వారానే అందించాలనేది సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆశయమన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం ఇటీవలే వాట్సాప్ గవర్నెన్స్ ప్రారంభించిందన్నారు. రానున్న రోజుల్లో అన్ని సేవలు, అన్ని రకాల ధృవీకరణ పత్రాలు ఇందులో పొందే సదుపాయం కల్పిస్తుందన్నారు. ప్రతి శాఖలోనూ ఒక చీఫ్ డేటా టెక్నికల్ ఆఫీసర్ (సీడీటీఓ)ను నియమించుకోవాలని భాస్కర్? అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ ముఖ్య కార్య నిర్వహణ అధికారి కె. దినేష్ కుమార్, డిప్యూటీ సీఈఓ మాధురి, పౌరసరఫరాల శాఖ ప్రత్యేక అధికారి సౌరవ్ గౌర్, ఐజీ టెక్నికల్ సర్వీస్ శ్రీకాంత్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ వీరపాండ్యన్, జీఏడబ్ల్యూ డైరెక్టర్? శివ ప్రసాద్? తదితరులు పాల్గొన్నారు.





## నేడు ఎమ్మెల్యే నసీర్ ప్రజా గ్రీవెన్స్ నిర్వహణ

**గుంటూరు, మేజర్ న్యూస్ :** నేడు ఉదయం 10.00 ల' నుండి మధ్యాహ్నం 12.00 ల'లి వరకు దావత్ హోటల్ పైన గల గుంటూరు తూర్పు ఎమ్మెల్యే ఎమ్మెల్యే నసీర్ కార్యాలయంలో గుంటూరు తూర్పు నియోజకవర్గంలిప్రజా గ్రీవెన్స్‌లినిర్వహిస్తారు. ఎమ్మెల్యే ద్వారా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకునే అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు..

## మధ్యాహ్న భోజన పథకంలో సన్నబియ్యం

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఏపీలో కూటమి ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులకు 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం'ని అమలు చేస్తున్నారు. అయితే తాజాగా ఈ పథకంపై ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మధ్యాహ్నం భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు ఇకపై సన్నబియ్యం అందించాలని కేబినెట్ భేటీలో నిర్ణయించారు. మధ్యాహ్న భోజన పథకంలో ప్రాంతాల వారీగా పిల్లలు ఇష్టపడి తినే ఆహారాలను మెనూలో పెట్టనున్నట్లు చెప్పారు.

# వినుకొండ, అభివృద్ధి కోసం కలసి పనిచేయాల్సిన తరుణం : చీఫ్ విప్ జీవీ



**వినుకొండ మేజర్ న్యూస్ :** స్థానిక నాయకులు, వారి అనుచరులు అంతా కూడా వినుకొండ పట్టణం, రాష్ట్ర అభివృద్ధి కోసం కలసి పనిచేయాల్సిన తరుణమిది అని పిలుపునిచ్చారు ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. విజ్ఞత. విశాల హృదయంతో అభివృద్ధి, సుపరిపాలన కోసం తెలుగుదేశంలో చేరేవారందర్నీ మనస్ఫూర్తిగా స్వాగతిస్తామన్నారు. పల్నాడు జిల్లా వినుకొండ మున్సిపల్ ఛైర్మన్ దస్తగిరి దంపతులు శుక్రవారం తెదేపాలో చేరారు. దస్తగిరితో పాటు 9, 18, 27, 30వ వార్డుల కౌన్సిలర్లు రెడ్డి నాగపద్మ, పాల్వాది ఆంజనేయులు, ఐలపోగు హేమలత, షేక్ షకీలా తెదేపా తీర్థం పుచ్చుకొన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వినుకొండలోని తన కార్యాలయంలో వీరికి కండువా తెదేపా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైకాపా సిద్ధాంతాలు, జగన్ విధ్వంసక విధానాలు నచ్చకే తాము వైకాపాను వీడినట్లు వారు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్ విప్ జీవీ తెలుగుదేశంలో పార్టీలోకి చేరిన వారందరికీ అభినందనలు తెలిపారు. వినుకొండ పట్టణాన్ని ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్ధి చేద్దామని

- **తెదేపా తీర్థం పుచ్చుకున్న వినుకొండ మున్సిపల్ ఛైర్మన్ దస్తగిరి దంపతులు**
- **పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన చీఫ్ విప్ జీవీ, మక్కెన**

రాజకీయాలకు అతీతంగా అంతా కలసి వస్తే ముఖ్యమంత్రి నుంచి నిధులు తీసుకుని వచ్చే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. వార్డులు, పట్టణం అభివృద్ధి ఎప్పుడూ నా వంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. కొత్తగా వచ్చిన నాయకులు, వారి అనుచరులకు గౌరవం ఉంటుందని, కలసి పనిచేద్దాం. అభివృద్ధి చేద్దామన్నారు. మొత్తంగా సార్వత్రిక ఎన్నికలకు ముందు ఇద్దరు, ఎన్నికల అనంతరం నలుగురు వైకాపా నుంచి తెదేపాలో చేరారు. తాజాగా ఛైర్మన్ సహా ఐదుగురు కౌన్సిలర్లు తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. పురపాలక సంఘ పరిధిలో మొత్తం 32 మంది కౌన్సిలర్లు ఉండగా నాడు జరిగిన ఎన్నికల్లో 28 మంది వైకాపా అభ్యర్థులు, నలుగురు తెదేపా అభ్యర్థులు గెలుపొందారు. వైకాపా నుంచి గెలిచిన వారిలో 9 మంది తెదేపాలో చేరడంతో కౌన్సిల్ లో తెదేపా బలం 4 నుంచి 11కి చేరింది.



# భారీ ర్యాలీతో ఆలపాటి నామినేషన్ దాఖలు







(మొదటి పేజీ తరువాయి)

పల్లా శ్రీనివాసరావు హాజరయ్యా రు. ఆలపాటి నామినేషన్ కార్యక్రమానికి గుంటూరు తూర్పు, పశ్చిమ శాసనసభ్యులు నసీర్ అహ్మద్, గల్లా మాధవి, రాష్ట్ర టెక్నాలజీ సంస్థ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణతో పాటు జనసేన నాయకులు బోనబోయిన శ్రీనివాస యాదవ్, గాదె వెంకటేశ్వరరావు పలువురు బీజేపీ నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్, కొలుసు పార్థసారథి, మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో తెదేపా, జనసేన, బిజెపి నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో పూర్తిగా దివాలా తీసింది. అంతేకాకుండా జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని గత ఐదేళ్ల పాలల్లో అప్పుల కుప్పగా మార్చిందని ఎద్దేవా చేశారు, రాష్ట్రంలో పారదర్శక పాలనను నెలకొల్పి సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించేందుకు ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని చెప్పారు, ఎన్నికల మేనిఫెస్టోలో. ఇచ్చిన హామీలన్నీ తప్పక నెరవేరుస్తామని అల్లా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు దీక్షతో పనిచేస్తున్నారని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అమలు చేస్తామని అన్నారు. చదువుకున్న పట్టభద్రులు ఈ విషయాన్ని గమనించి పట్టభద్రుల, ప్రజా సమస్యలను శాసనమండలిలో వేడి వాడిగా గళం ఎత్తి వినిపించే దమ్మున్న ప్రజా నేత ఆలపాటిని ఎమ్మెల్సీ గా గెలిపించుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ టెక్నాలజీస్ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజ నేయులు, పలువురు కృష్ణ, గుంటూరు జిల్లాకు చెందిన తెదేపా, జనసేన, బిజెపి నాయకులు పాల్గొని మాట్లాడారు, ఆలపాటిని భారీ మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లా నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, కూటమి పార్టీ నాయకులు తరలివచ్చారు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని ఆయనకు సంఘీభావం తెలిపారు. తోవెంకటేశ్వర విజ్ఞాన మందిరం నుండి అలంకార్ సెంటర్ మీదుగా కలెక్టరేట్ వరకు ఆలపాటి ర్యాలీ జరిగింది.

# సుందరవనంగా నగరవనం పార్క్

(మొదటి పేజీ తరువాయి)



రకాల వసతులు కనిపించటానికి అధికారులు కృషి చేస్తున్నారు. ఈ కృషిని పలువు అభినందిస్తున్నారు. అదేవిధంగా ఇక్కడికి వెల్లటూరు, వినుకొండ వెంకుపాలెం, సరికొండ పాలెం ప్రాంతాల నుంచి పిల్లలు, పెద్దలు పెద్ద ఎత్తున వచ్చేందుకు అవకాశం ఉంది. ఇక్కడ అందాలను ఆస్వాదించడానికి దూర ప్రాంత ప్రజలకు కూడా ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ పార్క్ రెండు కొండల మధ్యలో కొండకు దగ్గరగా ఉండటంవల్ల ప్రకృతి అందాలను కళ్ళకు కట్టినట్టు సో భాగమానంగా ఉంటుందని పలువురు భావిస్తున్నారు. ఇది ఎంతో ఆనందాన్ని కలగజేస్తుంది ఈ పార్కు పిల్లలకే కాకుండా పెద్దలకు సంబంధించిన శారీరక వ్యాయామశాల ని కూడా ఏర్పాటు చేశారు. పార్కుకు వచ్చే ప్రజానీకం సైకిళు ,, బైకులు నిలుపుకోవడానికి అత్యాధునిక పార్కింగ్ వసతులు కల్పిస్తున్నారు. ఇక్కడ మంచినీటి కేంద్రం, పిల్లలు పెద్దలు కలిసి సంతోషంగా భోజనం చేయడానికి భోజనశాలలు ఏర్పాటు చేశారు. చిన్నారులు ఆడుకోవడానికి ఆట వస్తువులు ఇక్కడ ఉన్నాయి. ఏర్పాటు ఇలాంటి చక్కటి ఏర్పాటు చేయటం ఆనందదాయకం గా. పలువురు అభివర్ణిస్తున్నారు. ఈ పార్క్ వద్ద రాత్రి, పగలు సెక్యూరిటీ వాళ్లు ఉండటమే కాకుండా ఎప్పటికప్పుడు అక్కడ ఉన్న చెత్తాచెదారాన్ని శుభ్రపరుస్తూ వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా పిల్లలను ఆనందపరుస్తున్నారు ఇంత మంచి పార్కును ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చిన ఫారెస్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ సీతారామయ్య, గణేష్ కి ధన్యవాదాలు తెలిపారు.

## మహా శివరాత్రికి ప్రసాదం కౌంటర్ల సంఖ్య పెంచండి

(మొదటి పేజీ తరువాయి)

సేవల గురించి భక్తులకు ఎప్పటికప్పుడు తెలియజేసేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఎక్కడికక్కడ సైన్ బోర్డులు ఏర్పాటు చేసి భక్తులకు అవసరమయ్యే సమాచారం అందించాలన్నారు. భక్తుల సౌకర్యార్థం కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలన్నారు. కొండ మీద మొబైల్ నెట్వర్క్ అందించేందుకు ప్రత్యేకంగా మొబైల్ టవర్లు ఏర్పాటు చేయాలని బీఎస్ఎన్ఎల్ అధికారులను ఆదేశించారు. ఘాట్ రోడ్డు, మెట్ల మార్గంలో కోతుల బెడద నివారించి మార్గం ఆసాంతం చక్కటి లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. పరిసర గ్రామాల నుంచి వచ్చే ప్రభల మార్గంలో హై టెన్షన్ విద్యుత్ తీగలు లేకుండా చూడాలని, కొండపైన అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ కంచి శ్రీనివాస రావు, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరె, డీఆర్వో మురళి, కోటప్పకొండ దేవాలయం ఈఓ జిఏవీ శ్రీనివాస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. సమీక్ష సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎస్పీ శ్రీనివాస రావు, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ లు కోటప్పకొండకు చేరుకుని అధికారులకు సూచనలు చేశారు.

## నేటి నుండి మొర్జంపాడులో రాష్ట్రస్థాయిలో ఎడ్ల పోటీలు

### ఎమ్మెల్యే యరపతినేనిచే ప్రారంభం

**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలం మొర్జంపాడు గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి 69వ కళ్యాణ మహోత్సవ వేడుకలు పురస్కరించుకొని ఈనెల 8వ తేదీ నుండి 11వ తేదీ వరకు రాష్ట్రస్థాయి ఎడ్ల ప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. 8 వ తేదీన జతపండ్ల విభాగము 9వ తేదీన నాలుగు పండ్ల సైజు సైజు, పాల పండ్ల దూడలు. 10వ తేదీన సేద్యపు విభాగము జూనియర్ సైజ్ 11వ తేదీన సీనియర్ సైజ్ పెద్దలకు ఈ ఎడ్ల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు పోటీల్లో గెలుపొందిన విజేతలకు దాతల సహాయంతో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందజేస్తామన్నారు నగదు తో పాటు షిల్డు కూడా అందజేస్తామన్నారు సీనియర్ సైజు ఎడ్ల పోటీల్లో గెలుపొందిన మొదటి విజేతకు రాయల్ ఈన్ఫీల్డ్ బుల్లెట్ బండిని బహుమతిగా అందజేస్తామన్నారు 8 వతేదీన జరిగే ఈ పోటీలను , గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభిస్తారు అన్నారు ముఖ్య అతిథులుగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అలాగే ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, ఎస్పై కే సతీష్, తంగే డ రామకృష్ణారావు (కరణం) హాజరవుతారు అన్నారు ఎడ్ల జతల యజమానులకు కమిటీ ఆధ్వర్యంలో ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తున్నామన్నారు ఈ పోటీల్లో పాల్గొన్న వచ్చినవారు కమిటీకి ముందుగానే తమ పేర్లను కమిటీ వారికి అందజేయాలన్నారు.

## 9న ఎస్ హెచ్ ఓలో ఉచిత దంత వైద్య శిబిరం

**గుంటూరు మేజర్ న్యూస్ :**

సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతినెల రెండవ ఆదివారం నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరంలలో భాగంగా ఈనెల 9వ తేదీ “ఉచిత దంత వైద్య శిబిరం , శాస్త్రీయ అవగాహన సభ “నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థల అధ్యక్షులు డాక్టర్ టి. సేవకుమార్, పావులూరు రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 9వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు 2/1 బ్రాడీపేట లోని ఎస్ హెచ్ ఓ సమావేశ మందిరంలో నిర్వహించే ఈ దంత వైద్య శిబిరములో దంత వైద్య నిపుణులు డాక్టర్ చల్లా చైతన్య పాల్గొంటారన్నారు. ప్రజలు ఈ అవకాశమును వినియోగించుకోవాలని వారు ఆ ప్రకటనలో కోరారు.

## పిల్లల భవిష్యత్తు కోసం నులిపురుగులను నివారిద్దాం



**దుగ్గిరాల, మేజర్ న్యూస్**

దుగ్గిరాల మండలంలో జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా దుగ్గిరాల మండల కార్యాలయంలో శుక్రవారం మండల అభివృద్ధి అధికారి ఏ. శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో దుగ్గిరాల, ఈమని పీహెచ్సీ వైద్య అధికారులు, మండల విద్యాశాఖ అధికారి కె. లక్ష్మీనారాయణ , అంగన్వాడి సూపర్వైజర్ పాల్గొన్నారు. సమావేశంలో మండల అభివృద్ధిఅధికారి ఏ. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన పిల్లల భవిష్యత్తు కోసం నులు పురుగులను నివారించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో దుగ్గిరాల,ఈ మని పీహెచ్సి. వైద్యాధికారులు మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన మండలంలోని ఒకటి నుండి 19 సంవత్సరాల వయసు కలిగిన అందరికీ అంగన్వాడీ, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో ,కాలేజీలనందు విద్యార్థులకు నిలుపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలను అందజేయాలని అన్నారు. ఈ మాత్రల వలన ఎటువంటి దుష్పరిణామాలు ఉండవన్నారు. పిల్లలలో రక్తహీనతను నివారించడానికి, ఆరోగ్యాన్ని కాపాడేందుకు నులుపురుగుల టాబ్లెట్స్ మింగాలని మండల విద్యాశాఖ అధికారి కె. లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అంగన్వాడీ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరగాలి

**నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

గుంటూరు నగరంలో ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరగాలని, మధ్యాహ్నం సమయంలో గ్యాంగ్ వర్క్ లు తప్పనిసరిగా చేపట్టాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ నల్లచెరువు, సంపత్ నగర్, ఇజ్రాయిల్ పేట తదితర ప్రాంతాల్లో అభివృద్ధి, పారిశుధ్య పనులను, తనిఖీ చేసి తీసుకోవాల్సిన చర్యలపై ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మైక్రో పాయింట్స్ మేరకు వార్డ్ సచివాలయ పరిధిలో ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ జరగాల్సిందేనని స్పష్టం చేశారు. కార్మికులు ఉదయం మస్టర్ అనంతరం మెయిన్ రోడ్లు స్వీపింగ్ చేసి, ఇంటింటి చెత్త సేకరణ చేయాలన్నారు. మధ్యాహ్నం సమయంలో డివిజన్ పరిధిలో సమస్యాత్మక ప్రాంతాలను, డ్రైన్లను గ్యాంగ్ వర్క్ ద్వారా శుభ్రం చేయించాలని ఆదేశించారు. నూతన డ్రైన్ నిర్మాణ పనులు జరిగే సమయంలో లెవల్స్ పక్కాగా పాటించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే అభివృద్ధి పనులు జరిగే సమయంలో వర్క్ ఇన్స్పెక్టర్లు, ఎమినిటి కార్యదర్శులు అక్కడే ఉండి పర్యవేక్షణ చేయాలని, పనులు పూర్తి అయిన వెంటనే బిల్లుల చెల్లింపుకు ప్రాసెస్ చేయాలని ఆదేశించారు. పర్యటనలో డిఈఈ మధుసూధన్, ఆర్ఓ సాదిక్ బాష, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## లలితా సూపర్ స్పెషాలిటీస్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు

**200 మందికి పైగా వైద్య సేవలు**

**లలిత హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాఘవశర్మ**





**గుంటూరు మేజర్ న్యూస్ :**

లలితా సూపర్ స్పెషాలిటీస్ హాస్పటల్ గుంటూరు వారిచే కార్పొరేట్ సామాజిక భాద్యత క్రింద శుక్రవారం 07/2/25 న ఉచిత మెగా మెడికల్ క్యాంపును పిట్టలవాని పాలెం మండలం, అల్లూరు గ్రామము నందునిర్వహించారు. ఈ క్యాంపు లో 200 మందికి పైగా గ్రామస్థులు సద్వినియోగం చేసుకున్నారని లలిత హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాఘవశర్మ తెలిపారు. ఈ క్యాంపు నందు కార్డియాలజీ, ఆప్తమాలజీ, యురాలజీ, అర్థోపెడిక్ విభగాల నందు నిర్వహించారు. ఈ క్యాంపులో ఉచితంగా బి.పి , షుగరు, ఈసీజీ , 2డి ఎకోకార్డియోగ్రాం, కార్డియాలజీ కన్సల్టేషన్, యురాలజీ కన్సల్టేషన్, ఆప్తమలజీ కన్సల్టేషన్, అర్థోపెడిక్ కన్సల్టేషన్ సేవలను అందించారు, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కంటి వైద్య నిప్రణులు డాక్టర్ బైరపనేని విజయ బాబు, యరాలజిస్ట్ డాక్టర్ శరవణ కుమార్, కార్డియాలజిస్ట్ డాక్టర్ సాయి కుమార్, అర్థోపెడిక్ డాక్టర్ వివేక్ , అల్లూరు గ్రామ మాజీ ప్రసిడెంట్ కొమ్మూరు కాశయ్య, శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ ఛైర్మన్ పెనుమచ్చ రవివర్మ, మర్పు విజయరాజు ,బొలిమెర రవి, హాస్పిటల్ పి ఆర్ ఓ రాజ రమేష్ , నర్సాంగ్ స్టాఫ్, పారామెడికల్ స్టాఫ్, హాస్పిటల్ సిబ్బంది, నర్సింగ్ కలెజి స్టూడెంట్స్ మెదలగు వారు పాల్గొన్నారు.

## గొడవలు సృష్టించేందుకే జగన్ పన్నాగం : అభిమన్యు




**వినుకొండ, మేజర్ న్యూస్:**

కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు చూసి తట్టుకోలేక జగన్మోహన్ రెడ్డి కార్యకర్తలని రెచ్చగొడుతున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ సహకా రంతో పోలవరం ప్రాజెక్ట్, వరికీపూడి సాల, వైజాగ్ స్టీల్ ప్లాంట్, రైల్వేజోన్స్, హైవేస్, ప్రతి గ్రామంలో రోడ్లు గత ఐదు సంవత్సరాలలో ఎన్నడు చేయని విధంగా కూటమి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంది. జగన్ 1.0 లో నా వెంట్రుక కూడా పీకలేరు అన్ని రెచ్చిపోయిన జగన్ కి మొత్తం గుండు కొట్టి 11 సీట్లు ఇచ్చారు. ఇంకా జగన్ 2.0 లో పీకడానికి ఏమి లేదు అక్కడ అన్ని జనసేన పార్టీ అధికార ప్రతినిధి అభిమన్యు అన్నారు. జగన్ రెడ్డి కార్యకర్తలను రెచ్చగొట్టి గొడవలు సృష్టించడానికి పార్టీల మధ్య విభేదాలు సృష్టించడానికి రెడీ అవుతున్నారు. కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు ఈ విషయం గమనించి గొడవలకి తావు లేకుండా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లక్ష్యంగా మనందరం ముందుకు వెళ్లాలి అని జనసేన పార్టీ అధికార ప్రతినిధి పారెళ్ళ అభిమన్యు తెలియజేశారు.

## సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి

**అధికారులను ఆదేశించిన కమిషనర్ పులి శ్రీనివాసులు**



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వార్డ్ సచివాలయాల వారీగా రానున్న వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా సమ్మర్ యాక్షన్ ప్లాన్ ని సోమవారానికి సిద్ధం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై ఇంజినీరింగ్ అధికారులతో కమిషనర్ చాంబర్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డ్ సచివాలయాల వారీగా నివాసాలు, కమర్షియల్ సంస్థలు, బావులు, బోర్లు, ప్రస్తుతం ఇస్తున్న సరఫరా, వేసవిని దృష్టిలో పెట్టుకొని ఇవ్వాల్సిన సరఫరా వంటి వివరాలతో సోమవారం నాటికి ఏఈల వారీగా సమగ్ర నివేదిక అందించాలని, నివేదిక మేరకు క్షేత్ర స్థాయి పరిశీలన చేసి, నగరంలో వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. డిఈఈల వారీగా ఏఈలు, ఎమినిటి కార్యదర్శులతో ప్రత్యేకంగా సమావేశాలు ఏర్పాటు చేసుకొని, వాస్తవ అవసరాలకు తగిన విధంగా అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే గతంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాల వివరాలు, ఈ ఏడాది ఏర్పాటు చేయాల్సిన పాయింట్స్ వివరాలు, సచివాలయాల వారీగా పైప్ లైన్ లకు మరమత్తులు చేపట్టాల్సిన లిస్టు లు కూడా అందించాలన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రతి ఇంటికీ త్రాగునీటి సరఫరా నూరు శాతం జరిగేలా చూడాల్సిన భాధ్యత ఏఈలదేనని, ఎక్కడైనా ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామనీస్ స్పష్టం చేశారు. సమావేశంలో ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, ఈఈలు సుందర్రామిరెడ్డి, కోటేశ్వరరావు, డిఈఈలు నాగభూషణం, కళ్యాణరావు, మధుసూదన్, రమేష్ బాబు, సతీష్ కుమార్, శ్రీనివాస్, ఇంజనీరింగ్ సెక్షన్ సూపరిండెంట్ రాజశేఖర్, ఏఈలు పాల్గొన్నారు.

## కె.యస్.లక్ష్మణరావు గెలుపు ప్రజల గెలుపు - ప్రజాసంఘాలు



**గుంటూరు మేజర్ న్యూస్ :**

గుంటూరు- కృష్ణా జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న ఎమ్.ఎల్.సి కె.యస్.లక్ష్మణరావు గెలుపు ప్రజాఉద్యమాలకు, ప్రజల గెలుపు అని ప్రజాసంఘాల నాయకులు అన్నారు. నేడు 2/7 బ్రాడిపేటలోని జాషువా విజ్ఞాన కేంద్రంలో జరిగిన ప్రజాసంఘాల సమావేశంలో సి.ఐ.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, అధ్యాపక, పెన్షనర్లు, నిరుద్యోగ, కాంట్రాక్ట్ , ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, వివిధ ప్రజాసంఘాలు బలపరిచిన పి.డి.ఎఫ్ అభ్యర్థి కె.యస్.లక్ష్మణరావు గెలుపు కోసం కృషి చేయాలన్నారు. శాసన మండలిలో ప్రజా సమస్యలపై మాట్లాడే అభ్యర్థులు ఫి.డి.ఎఫ్. అభ్యర్థులే. ప్రజా సంఘాల సమస్యలే కాకుండి మున్సిపల్, జిల్లా స్థాయి ప్రభుత్వ సమావేశాలలో స్థానిక ప్రజలు ఎదుర్కొనే త్రాగునీరు, డ్రైనేజి, ఇళ్ళ పట్టాలు, ఇళ్ళ స్థలాలు, రైతులు, కౌలు రైతుల సమస్యలైన గిట్టుబాటు ధరలు, ఋణాలు వంటి సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేశారన్నారు. అదే విధంగా శాసన మండలిలో నిరుద్యోగ సమస్యలు, స్కీమ్ వర్కర్స్ సమస్యలు, జిల్లా, రాష్ట్ర అభివృద్ధి గురించి చర్చించేవారన్నారు. రాజ్యాంగ లక్ష్యాలకు కట్టుబడి నిజాయితీతో, నిబద్ధతతో పనిచేశారన్నారు. ఎమ్.ఎల్.సిలకు ఇళ్ళ స్థలాలు ఇచ్చినప్పుడు పేద ప్రజలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, మాకు అవసరం లేదని ఇళ్ళ స్థలాలను తిరస్కరించినది పి.ఢ.ఎఫ్ ఎమ్.ఎల్.సిలేనన్నారు. కె.యస్.లక్ష్మణరావు గెలుపు, ప్రజల గెలుపు అని, ప్రజాగొంతుకను గెలుపించు కోవాలని పిలుపునిచ్చారు.

ఈ నెల 10వ తేదీన ఉదయం 10గం.లకు గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో సభ జరగుతుందని, అనంతరం కలెక్టర్ ఆఫీసు వరకు ర్యాలీగా వెళ్ళి నామినేషన్ వేస్తారని, ఈ కార్యక్రమంలో వేలాది మంది పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షులు డి.లక్ష్మీనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్, అవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎమ్.ఎ.చిష్టీ, మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఎ.కళ్యాణి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బైరగాని శ్రీనివాసరావు, డి.వై.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి వై.కృష్ణకాంత్, ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి ఎమ్.కిరణ్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షురాలు ఎస్.పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రైడే డ్రై డే పై చైతన్య విద్యార్థిని విద్యార్థులకు అవగాహన

**తెనాలి, మేజర్ న్యూస్**



పట్టణంలోని రామలింగేశ్వరపేట దేవిచౌక్ వద్దనున్న శ్రీచైతన్య విద్యాసంస్థలలో స్థానిక మలేరియా యూనిట్ మరియు శానిటరీ సెక్రటరీలు సంయుక్తంగా అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. సమావే శము అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. చైతన్య విద్యాసంస్థల విద్యార్థులకు దోమలు పుట్టకుండా దోమలు కుట్టకుండా పాటించవలసిన ముఖ్య విషయాలను వివరించారు. ముఖ్యంగా నీటి నిలువలు దోమలకు ఆవాసాలని మన ఇంటిలోనూ ఇంటి చుట్టుపక్కల ఉన్న నిల్వ నీటిలలో దోమలు గుడ్లు పెట్టి తమ సంతతిని పెంచుకొనుట ద్వారా దోమల సంఖ్య పెరగడమే కాకుండా దోమల ద్వారా వ్యాపించి వివిధ రకాల వ్యాధులైన మలేరియా, డెంగ్యూ,చికెన్ గునియా, బోదకాలు,మెదడువాపు,జిక వైరస్ వంటి వ్యాధుల వ్యాప్తికి కారణమవుతున్నాయని సబ్ యూనిట్ అధికారి అందె బాలచంద్రమౌళి తెలి పారు. ముఖ్యంగా విద్యార్థులు ముందుగా తమ ఇళ్లల్లో మరియు ఇంటి చుట్టుపక్కల నీటి నిల్వలు ఉన్నతొట్టెలు, గాబులు, రుబ్బురోలు, ఓవర్ హెడ్ ట్యాంకులు,పూల కుండీలు, టైర్లు,కొబ్బరిబొండాలు, ఫ్రిజ్, కూలర్లలో ఉన్న నీటి నిల్వలను పరిశీలించుకుని చుట్టుపక్కల వారికి కూడా అవగాహన కల్పించాలని తెనాలి పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ కోరారు. సాయంత్రం సమయాలలో తలుపులు కిటికీలు వేసుకోనుట ద్వారా దోమలు ఇంట్లోకి ప్రవేశాన్ని ఆపివేయొచ్చు అని తద్వారా దోమకాటు కాకుండా చూసుకోవచ్చు అని తెలిపారు.

శ్రీ చైతన్య విద్యాసంస్థల ప్రిన్సిపల్ అవుతు పద్మవాణి మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది సూచించిన సలహాలను మీ కుటుంబ సభ్యులకు తెలియజేసి తప్పక పాటింపజేసే విధంగా చేయాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సెక్రటరీలు కె.సంధ్య డి.సాగర్, జి చంద్రశేఖర్ మలేరియా సూపర్వైజర్లు బండారు నాగమల్లేశ్వరరావు ,దీపాల శ్రీనివాస రావు, దాసరి మల్లేశ్వరరావు హెల్త్ అసిస్టెంట్ షేక్ రషీద్, నవీద్,శ్రీనివాసరావు, కరిముల్లా, శరత్ ,వేణుగోపాల్, ఏఎన్ఎం వాత్సల్య ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.


నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. నరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | | |
|---|---|---|
| పి. బాలు (చిన కొండయ్య)<br>బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.<br>సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు<br>గుంటూరు జిల్లా ఇన్‌చార్జి<br>సెల్ : 9959426987 | షేక్ లాల్ అహ్మద్<br>పెదకాకాని రిపోర్టర్<br>సెల్ : 9676743627 |
| ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)<br>స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.<br>సెల్ : 8897455466 | జి.హిరన్మాయి (కన్నల్)<br>నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి<br>జిల్లా క్రైమ్ రిపోర్టర్ | చెట్టిపోగు కాశి<br>దాచేపల్లి రిపోర్టర్<br>సెల్ : 9963343327 |

| | | | |
|---|---|---|---|
| శేషగిరి రాజు<br>మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 8341408201 | వై.ఏసుబాబు<br>గురజాల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు<br>సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9866246951 | చెవుల రంగారావు<br>మెడికల్ రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 9490544635 |
| యం.కృష్ణ<br>మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9393309149 | వి.రవికుమార్<br>తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 99083 38200 | డి. చైతన్య<br>వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9381968453 | వి.లూథర్<br>నరసరావుపేట రిపోర్టర్<br>సెల్ : 7799382078 |
| జి.ఏలియా<br>ముప్పాళ్ళ రిపోర్టర్<br>సెల్ : 9392231959 | బి.సాంబశివరావు<br>రాజుపాలెం రిపోర్టర్<br>సెల్ : 9949382676 | రమేష్<br>దుగ్గిరాల రిపోర్టర్<br>సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు<br>పొన్నూరు రిపోర్టర్<br>సెల్ : 9948175840 |
| కె.నాగరాజు<br>రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 7799881000 | డి.రమేష్<br>ఈపూరు రిపోర్టర్<br>సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ<br>నూజెండ్ల రిపోర్టర్<br>సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్<br>శావల్యాపురం రిపోర్టర్<br>సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి<br>నరసరావుపేట మెడికల్ రిపోర్టర్<br>సెల్ : 9849134987 | బి.గురవయ్య<br>వినుకొండ క్రైం రిపోర్టర్<br>సెల్ : 9908340426 | వి.లక్ష్మీనారాయణ<br>రెంటచింతల రిపోర్టర్<br>సెల్ : 8500079075 | పి.వెంకటేశ్వర్లు<br>దుర్గి రిపోర్టర్<br>సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్<br>వెల్దుర్తి రిపోర్టర్<br>సెల్ : 9912818723 | పి.మణికంఠ<br>మాచర్లటౌన్ రిపోర్టర్<br>సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్<br>మాచర్ల క్రైం రిపోర్టర్<br>సెల్ : 9989124898 | ఎం.కోటేశ్వరరావు<br>మాచవరం రిపోర్టర్<br>సెల్ : 6303775169 |
| డి.మల్లికార్జునరావు<br>యడ్లపాడు రిపోర్టర్<br>సెల్ : 8309237441 | రమేష్<br>క్రోసూరు రిపోర్టర్<br>సెల్ : 9493148828 | ఎస్.విజయభాస్కర్<br>గుంటూరు రిపోర్టర్<br>సెల్ : 9440822538 | షేక్ నాగూర్<br>నకరికల్లు రిపోర్టర్<br>సెల్ : 98489 26300 |
| పి.ఆనంద్<br>వినుకొండ రూరల్ రిపోర్టర్<br>సెల్ : 8125125239 | నాగరాజు<br>మంగళగిరి టౌన్ రిపోర్టర్<br>సెల్ : 9032258913 | రమేష్<br>నరసరావుపేట రూరల్ రిపోర్టర్<br>సెల్ : 7075942600 | "నేటి దినపత్రిక సూర్య"<br>ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం.<br>9/1, అరండల్‌పేట, గుంటూరు. |



18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో 'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

# మాజీ సీఎం నివాసం వద్ద అగ్ని ప్రమాదంపై సీసీ పుటేజే కీలకం

## అన్ని కోణాలలో సమగ్ర దర్యాప్తు చేస్తున్నాము : గుంటూరు అర్బన్ ఎస్పీ సతీష్ కుమార్

**మంగళగిరి, మేజర్ న్యూస్:**

తాడేపల్లి జాతీయ రహదారి పక్కనే మాజీ సీఎం జగన్ నివాసం వద్ద జరిగిన అగ్ని ప్రమాదంపై సమగ్ర విచారణ చేస్తున్నామని గుంటూరు అర్బన్ ఎస్పీ సతీష్ కుమార్ అన్నారు. శుక్రవారం సాయంత్రం మంగళ గిరి పట్టణ పోలీస్ స్టేషన్‌లో మీడియాతో మాట్లాడారు. తాడేపల్లిలో జరిగిన ఘటనపై మాజీ సీఎం నివాసం నుండి సిసి పుటేజ్ అడగటం జరిగిందని, వీడియో పరిశీలిస్తే స్పష్టత వస్తుందన్నారు. అన్నికోణాలలో దర్యాప్తు కొనసాగుతుందన్నారు. మంగళగిరి, తుళ్లూరు సబ్ డివిజన్‌లు చాలా కీలకమైనవి, వివిఐపి జోన్ కావటంతో ట్రాఫిక్ సమస్యలు ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాకపోకలు సందర్భాల్లో ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని అన్నారు. తాడేపల్లిలో ఉండవల్లి సెంటర్, మంగళగిరి పట్టణంలో రెండు ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్య ఉందన్నారు. సిసి కెమెరాలు ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించామని ఎస్పీ తెలిపారు. రాజధాని అమరావతి ప్రాంతంలో గతంలో భూములు కొనుగోలు నిమిత్తం ఏగ్రిమెంట్



చేయించుకుని, ఇప్పుడు రిజిస్ట్రేషన్ చేయాలని కోరిన కొందరూ చేయటం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. భూములకు రేట్లు పెరగటంతో తీసు కున్న డబ్బులు వెనక్కి ఇచ్చివేస్తామని చెబుతున్నారని ఈ తరహా ఫిర్యాదులు ఈ ఆరు నెలల కాలంలో పెరిగాయని అన్నారు. ఈ సమావేశంలో పట్టణ సిఐ వినోద్ కుమార్ పాల్గొన్నారు.

## శ్రీ అనూష రియల్ ఎస్టేట్ ఆఫీసు నూతన ప్రారంభోత్సవం

**గుంటూరు, మేజర్ న్యూస్ :**

గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డు విజయ్ డిజిటల్ ఎదురుగా శ్రీ అనూష రియల్ ఎస్టేట్ ఆఫీసును పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ అమరావతి రాజధానిగా అభివృద్ధి చెందుతున్న గుంటూరు నగరంలో ఇటు వంటి రియల్ ఎస్టేట్ వ్యాపార సంస్థలు ముందుకు వచ్చి ప్రజల యొక్క ఆలోచన అవసరాలకు అనుగుణంగా అన్ని రకాల మౌలిక సదుపాయాల కల్పనతో



పాటు ప్రతి ఒక్కరి చిరకాల వాంఛ అయిన సొంతగృహ నిర్మాణానికి అనువైన స్థలాలను అతి తక్కువ ధరలకు అందించటం అభినందనంచదగ్గ విషయమని అన్నారు. శ్రీ అనూష రియల్ ఎస్టేట్ వారు మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# 5 వేల చ.అ కల్గిన భవనాలు అద్దెకు ఇచ్చే వారు సంప్రదించండి

## నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో 5 వేల చదరపు అడుగులు కల్గిన భవనాలు కల్గి, ఐటి కంపెనీలకు అద్దెకు ఇవ్వడానికి ఆసక్తి కల్గిన భవన యజమానులు ఈ నెల 10వ తేదీ నుండి కమిషనర్ చాంబర్లో సంప్రదించవచ్చని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వం పారిశ్రామికంగా, ఐటీ పరంగా పలు సంస్థలను ఆహ్వానిస్తుందని, అందులో భాగంగా గుంటూరు జిల్లా కేంద్రంలో కార్యాలయాల కోసం ప్రత్యేకంగా భవ నాలు అవసరమన్నారు. అద్దె ప్రాతిపది కన భవనాలు తీసుకోవడానికి ప్రభుత్వం నిర్ణయించిందని, గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఆసక్తి కల్గిన భవన యజమానులు తమ భవనానికి సంబం ధించిన చిరునామా, అంతస్తుల వివ



రాలు, అద్దెకు ఇవ్వాలనుకున్న భవన విస్తీర్ణం, భవనం నిర్మాణం జరిగిన ఏడాది, యజమాని పేరు, ఫోన్ నంబర్, విద్యుత్, నీటి సదుపాయాల సమగ్ర వివరాలతో కమిషనర్ చాంబర్ లో సిటి ప్లానర్ డి.రాంబాబు (9849908390), చాంబర్ సూపరిండెంట్ ఎస్ఎన్ ప్రసాద్ (9866337509)కు అందించాలని కోరారు. ఆమోదించిన భవనాలకు ప్రభుత్వ నిర్దే శిత మార్గదర్శకాల మేరకు అద్దె చెల్లింపు జరుగుతుందని తెలిపారు.

# కాంట్రాక్టర్లు గడువులోగా పనులను పూర్తి చేయకుంటే రద్దు చేస్తాం

## నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులకు టెండర్ ద్వారా వర్క్ ఆర్డర్ పొందిన కాంట్రాక్టర్లు నిర్దేశిత గడువు మేరకు పనులను పూర్తి చేయాలని, గడవు ప్రకారం చేయని పనులను రద్దు చేస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు కాంట్రాక్టర్లకు స్పష్టం చేశారు. శుక్రవారం కాంట్రాక్టర్లు, ఇంజినీరింగ్ అధికారులతోనగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో సంయుక్త సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత మాట్లాడుతూ కాంట్రాక్టర్ల వారీగా టెండర్ పొందిన పనులు, పెండింగ్ పనుల వివరాలను కాంట్రాక్టర్లను, అధికారులను అడిగి తెలుసుకొని, మాట్లాడుతూ నగరాభివృద్ధికి కాంట్రాక్టర్లు సకాలంలో చేపట్టే పనులే కీలకమని, పనుల్లో జాప్యం జరిగితే ప్రజలకు అసౌకర్యంతో పాటు అభివృద్ధి కుంటుపడుతుందని తెలిపారు. కనుక టెండర్ ద్వారా వర్క్ ఆర్డర్ పొందిన ప్రతి కాంట్రాక్టర్ తప్పనిసరిగా నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలన్నారు. పనులు పూర్తయిన సీనియారిటీ మేరకు బిల్లుల చెల్లింపు చేస్తామని, ప్రతి నెల చెల్లించిన బిల్లుల వివరాలను కూడా అందిస్తామని తెలిపారు. జిఎంసి ఆర్థిక వెసులుబాటు బట్టి జరుగుతున్న అభివృద్ధి పనుల దృష్ట్యా సాధారణ నిధులు, సిఎఫ్ఎంఎస్ ద్వారా బిల్లుల చెల్లింపు జరుగుతున్నాయన్నారు. అలాగే కాంట్రాక్టర్లకు అత్యవసరపరిస్థితులు ఎదురైన వారు తమ దృష్టికి తెస్తే సీరియల్ కాకుండా బిల్లుల చెల్లింపు చేస్తామని



పేర్కొన్నారు. పలు పనులకు వర్క్ ఆర్డర్ పొంది, పనుల నిర్వహణలో జాప్యం చేస్తే ఆయా పనులను రద్దు చేస్తామని స్పష్టం చేశారు. పనులు జరిగే ప్రాంతంలో సర్వే లేదా ఇతర సమస్యలు ఎదురైతే పట్టణ ప్రణాళిక అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని ఈఈలను ఆదేశించారు. కాంట్రాక్టర్లు తమకు క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే సమస్యలను తమ దృష్టికి ఎప్పుడైనా తీసుకురావచ్చని, అలా కాకుండా సమస్య పేరుతో పనుల్లో జాప్యం చేయవద్దని తెలిపారు. త్రాగునీటి సరఫరా, వీధి దీపాలు, ప్యాచ్ వర్క్ లను కూడా ఎప్పటికప్పుడు వేగంగా చేయాలన్నారు. సమావేశంలో ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, ఈఈలు సుందర్రామిరెడ్డి, కోటేశ్వరరావు, డిఈఈలు, ఏఈలు, కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొండా రమేష్, కుంచాల శివనాగేశ్వరరావు, జైరాం రెడ్డి, వెంకట్రావు, విష్ణువర్ధనరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ప్రభాకర్, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# మంగళగిరి ఎయిమ్స్ అభివృద్ధికి పూర్తి సహకారాన్ని అందిస్తాం

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన మంగళగిరి ఎయిమ్స్ డైరెక్టర్

మంగళగిరి, మేజర్ న్యూస్: ప్రతిష్టాత్మక మంగళగిరి ఎయిమ్స్‌ను దేశంలోనే అత్యున్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలందిస్తుందని తనను కలిసిన నూతన ఎయిమ్స్ డైరెక్టర్ ఆచార్య అహంతేమ్ శాంతాసింగ్ కు వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ హామీ ఇచ్చారు. శు క్రవారంనాడు వెలగపూడి ఏపి సచివాలయంలో మంత్రిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భౌగోళికంగా మంగళగిరిలోని సుందరమైన, ఆహ్లాదభరితమైన కొండల నడుమ ఎయిమ్స్ ను కేంద్రప్రభుత్వం నెలకొల్పిందన్నారు. 2018లో ప్రారంభమైన దీనికి గత ప్రభుత్వ హయాంలో మంచి నీటి సౌకర్యాన్ని కూడా కల్పించలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ సమస్యను పరిష్కరించిందని, అలాగే ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరాను కూడా కల్పించిందన్నారు. 183 ఎకరాల్లో ఏర్పాటైన ఎయిమ్స్ లో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు స్థలం లేనందున, కొలనుకొండలో 10 ఎకరాల స్థలాన్ని మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవలే ఆదేశాలిచ్చా రన్నారు. త్వరితగతిన ట్రామాకేర్ సెంటర్‌ను నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని, అలాగే 965 పడకల ఆసుపత్రిగా మంజూరైన ఎయిమ్స్ లో ప్రస్తుతం 650 పడకలున్నాయని, విస్తరణకు తగు చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ శాంతాసింగ్‌కు ఈ సందర్భంగా మంత్రి సూచించారు. మంగళగిరి ఎయిమ్స్ అభివృద్ధికి భవిష్యత్తులో అన్ని విధాలా సహకరించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.



# రౌడీయిజాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదు

## - జిల్లా అడిషనల్ ఎస్పీ రమణమూర్తి





**తెనాలి, మేజర్ న్యూస్ :**

రౌడీయిజాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని జిల్లా అడిషనల్ ఎస్పీ రమణమూర్తి పేర్కొన్నారు. పట్టణంలోని సుల్తానాబాద్ ప్రాంతంలో శుక్రవారం ఉదయం అడిషనల్ ఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో పోలీసులు అధికారులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. దాదాపుగా మూడుగంటలకుపైగా ఆ ప్రాంతంలోని ఇంటింటా తనిఖీకిలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ధృవపత్రాలు లేని 56 ద్విచక్ర వాహనాలు, మూడు ఆటోలను గుర్తించి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఆ ప్రాంతంలోని రౌడీషీటర్లను పిలిచి ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అడిషనల్ ఎస్పీ రమణమూర్తి మాట్లాడుతూ రౌడియిజాన్ని ఉపేక్షించేది లేదన్నారు. రౌడీయిజానికి పాల్పడినవారిపై చట్టపరమైన చర్యలు తప్పదని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో సరైన ధృవపత్రాలు లేని వాహనాలు ఎక్కువగా గుర్తించామన్నారు. వాటి యజమానులు సరైన గుర్తింపు పత్రాలు చూపిస్తే వాహనాలను అప్పగిస్తామని స్పష్టం చేశారు. సుల్తానాబాద్ ప్రాంతంలో ఆరుగురు రౌడీషీటర్ల కు కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు. పట్టణంలో రరౌడీయిజ నాన్ని రూపుమాపడం జిల్లా ఎస్పీ లక్ష్యమన్నారు. ఇటువంటి తనిఖీకి ఇకపై ముమ్మరం చేస్తామని స్పష్టం చేశారు. ఆయన వెంట డీఎస్పీ జనార్ధనరావు, త్రీ టౌన్ సీఐ రమేష్ బాబు, టూ టౌన్ సీఐ మల్లిఖార్జునరావు పలువురు అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.

# సకల జనులకు ఆశీర్వాదకర జీవితం

## డా. జె. ప్రమీలా సెల్వరాజ్ అమ్మకి ఘననివాళి



**పెదకాకాని మేజర్ న్యూస్ :-**

బైబిలు మిషను స్త్రీల సభల కన్వీనర్, రెండవ శనివారం ఉపవాస ప్రార్థనల వ్యవస్థాపక నిర్వహకులు డా. జె. ప్రమీలా సెల్వరాజ్ జ్ఞాపకార్థ కూడిక శుక్రవారం పెదకాకాని స్వస్థిశాలలో జరిగింది. కార్యక్రమానికి బైబిలు మిషను వైస్ ప్రసిడెంటు రెవరెండ్ పి. జాన్ దేవదాసు అధ్యక్షత వహించారు. తొలుత ప్రార్థనలు, కీర్తనలు, వాక్యపఠన వంటి క్రమాలు జరిగాయి. అనంతరం ముఖ్యవక్తలుగా హాజరైన పలువురు ఆత్మీయ డా. జె. ప్రమీలా సెల్వరాజ్ తో ఉన్న గత స్మృతులను విశ్వాసులకు అందించారు. బైబిలు మిషను వ్యాప్తిలో ప్రమీలమ్మ కృషి విలువైనది.దేశ, విదేశాలలో బైబిలు మిషను వ్యాప్తికి, ప్రజలందరికి దేవుని సువార్తను చేరువ చేయడంలో డా. జె. ప్రమీలా సెల్వరాజ్ అమ్మ కృషి విలువైనదని మాజీ కేంద్ర సహాయమంత్రి జె. డి. శీలం అన్నారు. ప్రమీలమ్మతో ఆయనకున్న ఆత్మీయ పరిచయ, సంఘటనలను వెల్లడించారు. ప్రమీలమ్మ ఎప్పటికీ మనకు తోడుగానే ఉంటారన్నారు. ఆమెకు కలిగిన ప్రార్థన శక్తి, ఇతరుల పట్ల కనపరిచే ప్రేమ, దయ వంటి లక్షణాలను వారసత్వంగా స్వీకరించాలని సూచించారు. ఆమె స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు వినీత, లాయర్ సురేష్, యశోద హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్,గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. చినబాబు, ప్రమీలారాణి, యుపిఎఫ్. ప్రెసిడెంట్ జోసెఫ్, బైబిలు ప్రొఫెసర్ శాంత సుధాకర్, హైదరాబాదు బైబిలు మిషను పాస్టర్ రెవరెండ్ జాన్ క్రిష్టాఫర్, తదితరులు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. అనంతరం డా. ప్రమీలా సెల్వరాజ్ అమ్మ కుటుంబసభ్యులు దాసరి దేవరాజు వందన సమర్పణ చేశారు. బైబిలు మిషను సెక్రటరీ రెవ. కోట్ల ప్రశాంత్ కుమార్ ముగింపు ప్రార్థన, బైబిలుమిషను ఉపాధ్యక్షులు రెవరెండ్ పి. జాన్ దేవదాసు ఆశీర్వాదాలతో డా. ప్రమీలమ్మ జ్ఞాపకార్థ కూడిక ముగిసింది. కార్యక్రమంలో బైబిలు మిషను అధ్యక్షులు, కాకాని స్వస్థిశాల నిర్వాహకులు కుమారులు రెవ. జె. శామ్యేల్ కిరణ్, జాయింట్ సెక్రటరీలు రెవరెండ్. డి. సుధాకర్, రెవరెండ్ ఆగమనరావు, రెవరెండ్ రవి, గవర్నింగ్ బాడీ సభ్యులు, రెవరెండ్లు, యాజకులు, సేవకులు, సేవకురాండ్రు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# సబ్ డివిజన్ పరిదిలో పట్టభద్రుల ఓటర్లసంఖ్య 45,707

## - సబ్ కలెక్టర్ సంజనాసింహ



**తెనాలి, మేజర్ న్యూస్**

కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు డివిజన్ పరిధిలో పకడ్బందీగా చేపట్టినట్లు తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా తెలిపారు. శుక్రవారం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సబ్ కలెక్టర్ సంజనా సింహ మాట్లాడుతూ కృష్ణ గుంటూరు జిల్లాల పట్టబద్దుల ఎమ్మెల్సీ ఎన్నికల నియమ నిబంధనలను వివరించారు. ఈనెల 10వ తేదీ నామినేషన్ ధాఖలు ప్రక్రియ ముగుస్తుందని చెప్పారు. ఈనెల 27వ తేదీన పోలింగ్ ప్రక్రియ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. తెనాలి సబ్ డివిజన్లో 45,707 పట్టభద్రులైన ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. వీరిలో తెనాలి నియోజకవర్గంలో 23,273,మంది ఓటర్లు ఉన్నారని వివరించారు. పోలింగ్ కేంద్రాల వివరాలను వెల్లడిస్తూ తెనాలి రూరల్, అర్బన్, కొల్లిపర మండలంతో కలుపుకొని 51 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. తెనాలి సబ్ డివిజన్లో 24 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని , ఓటర్ల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని మరో ఎనిమిది పోలింగ్ కేంద్రాలు అవసరమని గుర్తించి ఎన్నికల కమిషన్ కు తెలియజేసినట్లు తెలిపారు. అనుమతులు లభించిన తరువాత మొత్తం 59 పోలింగ్ కేంద్రాలు ఉంటాయన్నారు. 27న పోలింగ్,మార్చి 3న కౌంటింగ్ ప్రక్రియ ఉంటాయన్నారు. మార్చి 8వ తేదీతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందన్నారు. ఉభయ కృష్ణ గుంటూరు జిల్లాల పట్టబద్దుల ఎమ్మెల్సీ ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశాలు మేరకు ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు వీలుగా పటిష్టమైన ఏర్పాట్లు చేయనున్నట్లు సబ్ కలెక్టర్ సంజనా సింహ తెలిపారు.

# వైభవంగా మొర్జంపాడు లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణం



**మాచవరం, మేజర్ న్యూస్**

మాచవరం మండలం మొర్జంపాడు గ్రామాల్లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి 69వ కళ్యాణ మహోత్సవ వేడుకలు శుక్రవారం దేవస్థాన ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుకలను పిడుగురాళ్ల కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పూజారులు నిర్వహించారు లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం పూజారి రామానాయుడు ఆధ్వర్యంలో ఈ కళ్యాణ్రాటికలు ఘనంగా నిర్వహించారు సుమారు 45 మంది జతల దంపతులు ఈ కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. స్వామివారి కళ్యాణం అనంతరం స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో వేలాదిమందికి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రికి స్వామివారిని గ్రామ పరవీధుల్లో ప్రత్యేక వాహనంపై అలంకరించి వ్రాయింపు నిర్వహించారు కళ్యాణ వేడుకల సందర్భంగా పలు సాంఘిక నాటకాలను ప్రవేశించారు చిన్నారుల కోలాటం అందరిని అబ్బురపరిచింది.ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా మాచవరం ఎస్ఐ సతీష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీస్ పరగాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు ఆలయ ధర్మకర్త ప్రహ్లాద రెడ్డి భక్తులు పాల్గొన్నారు.

# కెఎల్ యు విద్యార్థి బృందానికి హ్యుందాయ్ టెక్నోవేషన్ ప్రథమ బహుమతి



తాడేపల్లి, మేజర్ న్యూస్: కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో ట్రిపుల్ ఈ చివరి ఏడాది చదువుతున్న విద్యార్థుల బృందానికి హ్యుందాయ్ టెక్నోవేషన్ 2024 – ఆల్ ఇండియా టెక్నికల్ వర్చువల్ సింపోజియంలో మొదటి బహుమతి సాధించినట్లు వర్శిటీ ఇంచార్జి వైస్ చాన్సులర్ డాక్టర్ కె.రాజశేఖరరావు శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా అగ్రశ్రేణికి చెందిన వివిద ఇంజినీరింగ్ విద్యా సంస్థలకు పోటీగా, ఈ బృందం తమ వినూత్న ప్రాజెక్ట్ ను ఇవి లలో రాబోయే తరానికి చెందిన మానిటరింగ్ కోసం స్మార్ట్ ఇంటర్‌ఫేస్ తో పరిశ్రమ నిపుణులను ఆకటుకుందన్నారు. హ్యుందాయ్ నిర్వహించిన టెక్నోవేషన్ వర్చువల్ సింపోజియంలో పలు రకాల టెక్నికల్ రౌండులను నిర్వాహకులు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ ఇంచార్జి వైస్ చాన్సులర్ డాక్టర్ కె.రాజశేఖరరావు, ప్రో వైస్ చాన్సులర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, విద్యార్థి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, స్కిల్ డెవలెప్‌మెంట్ డీన్ డాక్టర్ ఎ.శ్రీనాథ్, కెఎల్ ట్రిపుల్ ఈ విభాగాధిపతి డాక్టర్ పాండియన్, అచార్యులు డాక్టర్ కళ్యాణ్ దూసర్లపూడి తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# ఫోటోలు మార్ఫింగ్ చేసిన కేసులో నిందితుడు అరెస్ట్



మంగళగిరి మేజర్ న్యూస్: మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలోని యర్రబాలెం గ్రామంలో ఓ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న మైనార్ బాలిక ను బెదిరించి, పోటోలను మార్ఫింగ్ చేసిన కేసులో నిందితుడిని మంగళగిరి రూరల్ పోలీసులు శుక్రవారం ఆరెస్ట్ చేశారు. శుక్రవారం సాయంత్రం మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ అవరణలో రూరల్ సిఐ వై శ్రీనివాసరావు వివరాలను వెల్లడించారు. పోటోలు మార్ఫింగ్ చేయటంతో బెదిరింపులకు పాల్పాడిన ఎర్రబాలెం ఇండస్ట్రీయల్ ఏరియాకు చెందిన బాష అనే నిందితుడిని శుక్రవారం ఆరెస్ట్ చేసినట్లు సిఐ తెలిపారు. నిందితుడిని రిమాండ్ కు తరలించారు. ఈ సమావేశంలో రూరల్ ఎస్ఐ వెంకట్, ఎఎస్ఐ శంకరరావు, కానిస్టేబుల్ నాయక్ పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి 12వ కళ్యాణ మహోత్సవం

**దుర్గి మేజర్ న్యూస్ :**

దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామం నందు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 12వ కళ్యాణ మహోత్సవం గోపవరపు చలపతిరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు, ప్రసాదాలు సమర్పించారు. గ్రామంలోని రామాలయం నందు నిర్వహించిన స్వామివారి 12వ కళ్యాణ మహోత్సవంలో ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



# దేశానికి యువతే అమూల్యమైన సంపద





**ఒకటి కాదు.. రెండు కాదు... ఏకంగా 80 ఈవెంట్లు. కనుచూపు మేర ఎటువైపు చూసినా విద్యార్థులు క్రీడా సంబరాల్లో మునిగిపోయారు. వాలీబాల్, బాస్కెట్‌బాల్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్, చెస్, అథ్లెటిక్స్, త్రోబాల్, ఫుట్‌బాల్, హాకీ, తైక్వాండో, ఖోఖో, ట్రాక్ అండ్ ఫీల్డ్ ఈవెంట్స్, యోగాసన.. ఇలా ఒకటేమిటి అనేక విభాగాల్లో విద్యార్థులు అద్భుత ప్రదర్శనలతో ఉర్రూతలూగించారు. ఒకరితో ఒకరు నువ్వా నేనా అన్నట్లు పోటీపడి విజయాలు సాధిస్తున్నారు...**

**– గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**





- **వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్**
- **రెండోరోజు వైభవంగా కొనసాగిన విజ్ఞాన్ మహోత్సవ్-2కే25**
- **విద్యార్థులతో ముచ్చటించి.. సందడి చేసిన సినీ తారలు**
- **పోటాపోటీగా కొనసాగుతున్న పోటీలు**
- **అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు**
- **వివిధ రాష్ట్రాల నుంచి హాజరైన విద్యార్థులు**

చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జరుగుతున్న జాతీయస్థాయి విజ్ఞాన్ మహోత్సవ్-2కే25 పోటీలు విద్యార్థులను ఆసాంతం అబ్బురపరిచింది. దేశానికి అమూల్యమైన సంపద యువతేనని, దేశ భవిష్యత్‌ను మార్చగలిగే శక్తి యువతకే ఉందని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జాతీయ స్థాయి విజ్ఞాన్స్ మహోత్సవ్ కార్యక్రమం రెండో రోజు శు క్రవారం సందడి సందడిగా సాగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ ఆటల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం వలన జిజ్ఞాస, సమర్ధ సమయ పాలన, బుద్ధి స్థిరత్వం, వేగంగా సంగ్రహించుకో గలగడం... ఇలా ఎన్నో అంశాలు అభివృద్ధి చెందుతారన్నారు. అంతేకాకుండా 1.సమయ పాలన 2.లక్ష్యాలను ఏర్పరుచుకోవడం 3. శ్రద్ధగా వినడం, 4. నిర్వహణ నైపుణ్యాలు, 5. అప్‌డేట్, 6. కమ్యూనికేషన్, 7. నెట్‌వర్కింగ్, 8. పఠనం... మెళకువలు వంటి వాటిలో నిష్ణాతులవుతారని పేర్కొన్నారు. ఇది సాధించలేనేమో అనే భయం, సందేహాలకు జీవితంలో ఎప్పుడూ కూడా తావివ్వొద్దని సూచించారు. క్రీడలు శారీరక ఉల్లాసానికే కాకుండా మానసిక ఉల్లాసానికి కూడా దోహదపడుతాయని అన్నారు. శారీరక, మానసిక ధృఢత్వంతో పాటు స్నేహ సంబంధాలు మెరుగుకు క్రీడలు దోహదం చేస్తాయన్నారు. చదువుతో పాటు క్రీడలు, సృజనాత్మకత అంశాలపై ప్రావీణ్యం సాధించినప్పుడే సంపూర్ణ విద్యార్థులు అవుతారని పేర్కొన్నారు.

**పోటాపోటీగా క్రీడలు**

జాతీయ స్థాయి విజ్ఞాన మహోత్సవ్‌లో భాగంగా నిర్వహిస్తున్న పోటీల్లో విద్యార్థులు నువ్వా నేనా అన్నట్లు పోటీపడుతున్నారు. అథ్లెటిక్స్‌లో భాగంగా 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్ల పరుగు పందేలను నిర్వహించారు. వీటితో పాటు వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో, ఫుట్‌బాల్, టేబుల్ టెన్నిస్, చెస్ పోటీలను నిర్వహించారు. విజ్ఞాన్ మహోత్సవ్‌లో భాగంగా నిర్వహిస్తున్న పోటీలన్నీ కూడా సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నాయి. నేడు ఫైనల్స్ మ్యాచ్‌లు జరగనున్నాయి.

**నేడు సందడి చేయనున్న క్రీడా, సినీ తారలు**

విజ్ఞాన్స్ మహోత్సవ్‌లో భాగంగా నేడు జరిగే ముగింపు కార్యక్రమానికి ఇండియన్ ఫిల్మ్ డైరక్టర్, స్క్రీన్ రైటర్ కే.ఎస్.రవీంద్ర (బాబీ), 2024 పారాలింపిక్స్ బ్రాంజ్ మెడలిస్ట్, ఇండియన్ పారా పిస్టల్ షూటర్, అర్జున అవార్డీ రుబినా ఫ్రాన్సిస్ విచ్చేస్తున్నారని వైస్ చాన్స్‌లర్ తెలిపారు.

**ఆకట్టుకున్న ప్రదర్శనలు**

తరగతి గదుల్లో పుస్తకాలతో కుస్తీ పడుతున్న విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగిన కళలు, సృజనాత్మక నైపుణ్యాలకు పదును పెడుతూ మూడు రోజుల పాటు జరగనున్న పోటీల్లో రెండో రోజు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు సోలో సాంగ్స్, లఘు నాటికలు, రెట్రో డాన్స్ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. కళాకారులు పలు నృత్య రూపకాలకు అనుగుణంగా నర్తించి మంత్రముగ్ధుల్ని చేశారు. ముఖ్యంగా జానపద, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఓలలాడించాయి. వీటితోపాటు మ్యూజిక్, లిటెరరీ, స్పాట్‌లైట్, డాన్స్, డ్రమాటిక్స్ అండ్ ఫిల్మ్ మేకింగ్, ఫ్యాషన్, ఫైన్ ఆర్ట్స్, కల్చరల్స్, థియేటర్ ఆర్ట్స్ పోటీల్లో విద్యార్థులు సత్తాచాటారు. జాతీయ స్థాయి విజ్ఞాన్ మహోత్సవ్‌లో భాగంగా ఏర్పాటు చేసిన స్టాళ్లు విద్యార్థులను ఆకర్షించాయి. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి ( ఎమ్మెస్, ఎఫ్.పీ.ఓఎస్), వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.











